# పొత్తూరి రామమోహన్

# పెళ్ళితంతు

హైదరాబాద్ నుండి రేపల్లె వెళ్ళే సూపర్ డీలక్స్ బస్సులో పదవ నెంబర్ సీట్లో కూర్చొని బయటకు చూస్తున్నాను. చెట్లు వేగంగా వెనక్కి పోతున్నాయి. ఈనాటి ఈ నా ప్రయాణం నిజంగా అనుకోకుండా ఫిక్స్ అయ్యింది.

రంగారావుగారి నాల్గో అమ్మాయి పెళ్ళికి రేపల్లెలో రేపు రాత్రి హాజరు అవ్వాలి. రంగారావుగారికి ఆరుగురమ్మాయిలు. ఒకే ఒక్క అబ్బాయి. గత మూడు సంవత్సరాలుగా ప్రతి ఏడూ ఎండాకాలం ఆరంభంలో ఓ అమ్మాయి పెళ్ళి ఘనంగా చేస్తున్నారు. అందుకే ఆయన్ని గూర్చి వివరించేటప్పుడు రంగారావుగారు అని కాక తెరిపేటి రంగారావుగారు అని ఇంటిపేరుతో సహా సంభోధిస్తూ ఉంటారు. తెరిపేటి రంగారావుగారు రేపల్లెలో పేరుమోసిన క్రిమినల్ లాయర్. గత పాతిక సంవత్సరాలుగా ఆయన చేపట్టిన ప్రతి కేసు అనర్గళంగా వాదించి గెలిచారని అంతా చెప్పుకుంటూ ఉంటారు. పేరు ప్రఖ్యాతులతో పాటు, రెండు చేతులా ఆర్జించటంతో ఆయనకున్న పలుకుబడి, ఆయనంటే గౌరవం, భయం ఉండేలా చేశాయి. పిల్ల లాయర్లందరికి, అందుకే ఆయనింట్లో మొదటమ్మాయి పెళ్ళైనా మూడో అమ్మాయి పెళ్ళైనా ఒకేలా జరిగాయి. ఈ నాల్గవ పెళ్ళిలో అటు మొగ పెళ్ళి వారు ఇటు ఆడ పెళ్ళివారు ఇద్దరూ మాకు బంధువులవటంతో నేను వెళ్ళక తప్పడంలేదు. బస్సు రేపల్లె చేరేటప్పటికి సాయంత్రం నాలుగు గంటలైంది. బస్ స్టాప్‌లో ఓ కప్పు కాఫీ త్రాగి రంగారావుగారింటికి వెళ్ళాను.

రంగారావు ఇంటి ముందు తాటి ఆకు పందిళ్ళు. ఆ పందిళ్ళకు కట్టిన ఆకు పచ్చని మామిడి తోరణాలు. ఆ ఇంటి పెళ్ళి కళను హుందాస్తుచివరి వరకు విరజిమ్ముతున్నాయి. నేను లోపలకి వెళ్ళబోతుంటే పెళ్ళికొడుకు తమ్ముడు ఎదురొచ్చాడు. "హలో" అన్నాను "ఎప్పుడొచ్చారు" అడిగాను "నిన్న పొద్దునే" జవాబిచ్చాడు — 'నిన్న పొద్దున్నా అంత ముందుగా ఎందుకు" ప్రశ్నించాను— "ఏమో మామయ్యలు చెప్పారు వచ్చాము. పద టిఫిన్ చేద్దువుగాని' లోపలికి తీసుకెళ్ళాడు. మొగ పెళ్ళివారు తాపీగా టిఫిన్లు చేస్తున్నారు. అందరికి 'హలో' చెప్పి మెల్లిగా పెళ్ళికొడుకుగారిని కల్సాను. నన్ను చూస్తూనే "హలో మోహన్ ఇదేనా రావడం టిఫిన్ చేశావా అమ్మా నాన్నగారూ రాలేదా" ప్రశ్నల వర్షం కురిపించేశాడు. "ఆ ఇప్పుడే వచ్చాను. టిఫిన్ అయింది. కాని రమణా ముందు ఈ విషయం చెప్పు. ఈ రోజు ప్రొద్దున వస్తామని చెప్పిన మీరు నిన్న మధ్యాహ్నమే ఎందుకు దిగారు. పాపం పెళ్ళి కూతురు వాళ్ళకి అనవసరంగా ఖర్చు కదా" ఉండబట్టలేక అడిగేశాను. "అవున్నా నేను చెప్తునే ఉన్నాను వింటేనా మా మామయ్యల ప్రెషర్. ఒక్క రోజు ముందన్నా లేకపోతే అదేం పెళ్ళిరా అంటూ బయలుదేరారు. నాకు పరిస్థితి అర్థమైంది. నెమ్మదిగా లేచి పెళ్ళి కూతురు వాళ్ళ ఇంటికి వెళ్ళాను. వాకిట్లోనే తెరిపేటి రంగారావుగారు ఎదురయ్యారు. "నమస్కారమండి' అన్నాను. " ఓ మోహన్ రావోయ్ రా అమ్మానాన్న బావున్నారా ఎంటి నువ్వు మా తరుఫా — వాళ్ళ తరుఫా" నవ్వుతూ అడిగారు. నేను చిన్నగా నవ్వాను. పట్టు పంచె కట్టుకుని పట్టు శాలువా కప్పుకొని బంగారపుగొల్సు మెళ్ళో వేసుకొని అటూ ఇటూ పనులు పురామాయిస్తున్న రంగారావుగారి నడకలో హుందాతనం మాటల్లో మెత్తటి కరుకుదనం ఆయనకి ఎంత అందాన్ని ఇస్తున్నాయి.

వేడి నీళ్ళకి కాగులు ఏర్పాటు చేశారు. కాచి ఇవ్వటానికి మనుషుల్ని పెట్టరు. క్రొత్త తుండ్లు, సబ్బులు పెట్టారు. ఆ ఏర్పాట్లు చూస్తుంటే తెరిపేటి గారు పెళ్ళిళ్ళు చేయటంలో అందె వేసిన చేయి అని ఇట్టే చెప్పేయచ్చు. ఆ సంగతి మరో సారి రుజువైంది. పెళ్ళి కొడుకు మేనమామలకి స్నానాలు ముగించి రాంగానే స్నానాలనంతరం ఫలహారాలు ఆలస్యమయ్యాయి అని రభస చేయాలన్నది వారి ప్లాను. అయితే వారు స్నానాలు ముగించి వచ్చే లోపలే వారి జనమంతా టిఫిన్లు ముగించటం వారిని ఆశ్చర్యచకితుల్ని చేసింది. వేడి వేడి ఉప్మా నోట్లో పెట్టుకుంటూ బాగా చేశారు సుమా ఓ మేనమామ కామెంటు. "ఆ ఏం బాగు లేద్దూ బొత్తిగా జీడిపప్పులు వేయటమే మానేశారు. పొదుపండి పొదుపు' ఇంకో మేనమామ ఎత్తి పొడుపు. ఆ మేనమామ పెళ్ళి కొడుకు వైపు తిరిగి "ఏంటోయ్ మీ మామ మీకు ఛాన్స్ ఇచ్చేటట్టు లేదు" ఓ వెకిలి నవ్వు నవ్వుతూ అన్నాడు. "ఆ! అప్పుడే ఏమైంది. ముందుంది ముసళ్ళ పండుగ భోజనాల దగ్గర చూపిస్తాం— మొగ పెళ్ళి వారంటే ఏంటో" కసిగా రెండో మేనమామ శపథం.

నాకు వారి మాటల్ని బట్టి వారు భోజనాల వద్ద ఏదో దూమారం లేపేటట్టే ఉన్నారనిపించింది. వారు ఎంతటి ఘనులో గతంలో ఓ పెళ్ళిలో చూసి ఉండటం వల్ల కాస్త భయం వేసింది.

పెళ్ళి వారిని భోజనాల్కి పిలవటాన్కి రంగారావుగారు వారి సతీమణి ఇంకొంతమంది మంగళవాద్యాలతో వచ్చారు. మేనమామల మొహాల మీద చిరు మందహాసం రంగారావుగారి చూపులకు చిక్కక పోలేదు. అందంగా అలకించిన పందిరిలో కూర్చోవటాన్కి ఎర్రటి తివాచీలు పరిచారు. అప్పడే కోసుకు వచ్చినట్టుగా ఉన్న అరిటాకులు ఆ ఆకులలో

## కథవెనుక కథ



మనం మన నిత్య జీవన గమనంలో ఎన్నో సంఘటనలను ఎదుర్కొంటూ వుంటాము. కొన్ని అనుకున్నవి — మరి కొన్ని అనుకోనివి.

అనుకున్నవి జరిగినప్పుడు ఆనందం అనుకోనివి జరిగినప్పుడు — దుఃఖం— కల్గడం సహజం— అయితే చాలా సంఘటనలు కాలగమనంలో కొట్టుకు పోయినా కొన్ని మాత్రం "ఎవరెస్ట్ శిఖరం"లా ఎదురు నిలబడి మర్చిపోనీయకుండా చేస్తూ వుంటాయి. అటువంటి ఓ సంఘటనకు వెంటిలేషన్ (Ventilation) ఈ నా తొలి ప్రయత్నం మంచి కథలు రాయాలి అన్నది— ఆశయం! రాసిన ప్రతి కథ అచ్చు కావాలన్నది— ఆశ!!—


### పి. రామమోహన్

పూర్తి పేరు: పొత్తూరి రామమోహన్
వయస్సు: ఇరవై ఆరు సంవత్సరములు
ఉద్యోగం: లిప్టన్ ఇండియా లిమిటెడ్‌లో ఫీల్డ్ ఆఫీసర్
నివాసం: "ప్రశాంత్" 13, వినయనగర్, హైదరాబాద్ 500 659.

హాబీలు: మంచి రచనలు చదవడం, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనడం

రంగురంగుల వంటకాలు ఏడు రంగులు ఏకమై వెలిసె ఇంద్రధనస్సులో పోలి ఉన్నాయి.

పెళ్ళి కొడుకు మేనమామ పెళ్ళికొడుకు తండ్రి చెవిలో ఏదో ఊదాడు. అంతే ఆయన మరబొమ్మలాగా. "మా వాళ్ళు కొందరు ఈ పందిరిలో భోంచేయర్ట. లోపల ఏర్పాటు చేయండి" అనేశాడు. రంగారావుగారు నానా హడావుడి పడి పోతారని అక్కడే కూర్చోమని బతిమిలాడుతారని వారి అభిమతం. కాని ఆయన చాలా నెమ్మదిగా "సరే మీ ఇష్టం ఎక్కడ కావాలంటే అక్కడే కూర్చోండి. లోపల కూడా ఏర్పాటు చేశాం" అని ప్రక్కకు తిరిగి "అరే వెంకట్రావ్ మన వాళ్ళని త్వరగా పందిట్లో కూర్చోమను" కేకవేశారు. మేనమామలిద్దరూ నీరుకారిపోయారు. అరిటాకులు, వాటిల్లోని పదార్థాలు వారిని వెక్కిరిస్తున్నట్టుగా ఉన్నాయి.

వెంటనే ప్రక్కకు తిరిగి పెళ్ళికొడుకు తండ్రి చెవిలో మళ్ళీ ఏదో ఊదారు. రంగారావుగారు గమనిస్తూనే ఉన్నారు. మరబొమ్మ మళ్ళీ మాట్లాడింది.

"మా వాళ్ళు కొంత మంది భోం చేయర్ట. పూరీలు, కూర తెప్పించండి"

రంగారావుగారి మొహ కవలికలో ఎక్కడన్నా మార్పు కన్పిస్తుందేమోనని అంతా ఆయన వంక



చూస్తున్నారు. కాని ఆయన చాలా మామూలుగా "వెల్ అలాగే కానివ్వండి" అని ప్రక్కకు తిరిగి 'అమ్మాయి శాంతా ఇక్కడ కొంతమందికి పూరి – కూర కావాలట చూడు" అన్నారు. ఆయన వెనకాలే ఇద్దరు పిల్లలు పూరీల గంపతోటి కూర బక్కెట్‌తోటి కన్పించటం ఏదో వంకనైనా రభస చేయచ్చు అని కూర్చున్న మేనమామలకి వీపు మీద చర్నాకోలుతో రెండు అంటించినట్టైంది. దూరంగా నిలబడ్డ రంగారావుగారు ముద్దాయిలిద్దర్ని గమనించడం వారు గమనించలేదు.

తాంబూలం వేసుకుంటూ ఓ మేనమామ "ఇహ

లాభం లేదోయ్ మీ మామ గొప్ప ఘటికుడోయ్ ఆయన్ని ఏడిపించడం నావల్ల కాదు'' ఒప్పేసుకున్నాడు.

'ఏడిశావ్ మన బావగారు చేసిన ప్రతి పెళ్ళిలో కన్యాదాతల్ని మామూల్గా ఏడిపించకుండా వదిలామా ఇప్పుడూ అంతే చూస్తూ ఉండు— క్రొత్త రకంగా దెబ్బ తీస్తాను— ఆయన మాటల్లోని పట్టుదల— నాకు నిజంగా ఆందోళన కల్గించింది.

నేను కాస్త ముందుకు వచ్చి ఆయన్ని అడిగాను. ''ఏవండి ఇంత కష్టపడి ఆయన్ని ఎలా బాధపెట్టలా అని ఆలోచించకపోతే— కాస్త ఆయనకి సాయంగా ఉండి పెళ్ళి హాయిగా అయ్యేలా చూడచ్చుకదా' అని, దానికి ఆయన '' భలే, భలే చెప్పావోయ్— అసలు పెళ్ళంటే నీకేం తెల్సు— మా అప్పుడు ఓహో! ఆ రోజులే వేరు. అయినా పెళ్ళన్నాక మొగపెళ్ళివారు ఏడిపించాలి. ఆడ పెళ్ళివారు అడకత్తెరలో పోక చెక్కలా కటకట లాడాలి. అది మజా అంటే'' అలా ఆయన చెప్తుంటే అక్కడ ఉన్న అమ్మలక్కలంతా ఆయన్ని ఒకటే పొగిడేస్తున్నారు. ఏదో ఓ రోజున వారు అటు ప్రక్క కూర్చోవలసిన రోజు వస్తుందన్న ఊహ కూడా వాళ్ళకి లేకపోవడం నిజంగా నాకు బాధేసింది. ఉన్న ఫలనా పెళ్ళి వారింటికి వెళ్ళి జరగబోయేది చెప్తామా అన్పించింది. కాని ఆయనకున్న అనుభవంలో నా అనుభవం ఏ పాటిది. అందుకే జరిగేది గమనించడం మినహా ఏమీ చేయలేదు.

పెళ్ళి ప్రశాంతంగా జరిగిపోయింది. నాకు ఆశ్చర్యం వేసింది ఇది ప్రళయం ముందర ప్రశాంతత కాదు కదా— ఓ అనుమానం ఇంతలో అప్పగింతల కార్యక్రమం ప్రారంభమైంది. సన్నాయిమేళం వారు పున్నాగవరాళి లాగా వాయిస్తూన్నారు. పీటల మీద వధూవరుల్ని కూర్చోబెట్టారు.

బ్రాహ్మణుడు అన్నాడు ''కన్యాదాత అప్పగింతల సందర్భాన పెళ్ళి కుమారుడ్ని ఆశ్వీరదించి చదివించుకు కానుక'' ఆగాడు — రంగారావుగారు కోపంగా బ్రాహ్మణుడివంక చూశారు. అటుపిమ్మట మేనమామల వైపు చూశారు. ఓ మేనమామ చుట్ట పొగ వదుల్తు ఓ నవ్వు నవ్వాడు. దేముడి మీద ప్రమాణం చేసి అంతా నిజమే చెప్తాను అబద్ధం చెప్పను అన్న ముద్దాయి అబద్ధం చెప్తుంటే ఎంత కోపంగా చూస్తారో అంత కోపంగా పెళ్ళి కుమారుడి తండ్రి వంక చూశారు. మళ్ళీ చదివాడు బ్రాహ్మణుడు, కన్యాదాత అప్పగింతల సందర్భాన బావగారికి, వదినగారికి సమర్పించు నూతన వస్త్రములు రంగారావుగారు ఓ అడుగు ముందుకు వేసి రెండు బట్టల పెట్టెలు ఇచ్చేశారు. ముందు పెళ్ళి కుమారుడికి పెట్టండి. పెళ్ళి కుమారుడి తండ్రి గర్జన ''ముందు రాసుకున్న అగ్రిమెంటులో లేదు— అందులో లేనివి ఒక్క ఆవగింజ కూడా ఇప్పుడు పెట్టరు'' రంగారావుగారు కూడా గట్టిగానే చెప్పారు. పెళ్ళి కొడుకు తలదించుకు కూర్చున్నాడు. పెళ్ళి కూతురు తలెత్తి జరిగేది చూస్తున్నది.

''ఇంత పెళ్ళి చేసి ఆఖరుకి అప్పగింతల సమయంలో పెళ్ళి కుమారుడికి బట్టలు కూడా పెట్టలేదు. ఏం మనుషులో ఏం మర్యాదలో '' ఓ మేనమామ గట్టిగా మాట విరిశాడు.

రంగారావుగారి మొహంలో కోపం— కోపంతో మొహం ఎర్రబడింది. ఒక్క అంగలో మేనమామ దగ్గర కొచ్చి 'మిస్టర్ మైన్డ్ యువర్ టంగ్— ఒళ్ళు దగ్గర పెట్టుకుని మాట్లాడు. మా మర్యాదలకే వంక బెట్టేవాడివి బయలుదేరావ్— అద్దంలో మొహం ఎప్పుడన్నా చూసుకున్నావా చూసుకో ఫో'' అని గబగబా లోపలికి వెళ్ళి ఓ పేకెట్ తెచ్చి అంత దూరం నుంచి బ్రాహ్మణుడి వంట్లోకి గిరవాటేసి ఊ చదివించు'' కసిరారు. పెళ్ళి కూతురు కంట్లో నీరు, పెళ్ళి కూతురు తల్లి కంట్లో నీరు పెళ్ళి కూతురి అక్క కళ్లల్లో నీరు.

ఏ సన్నివేశమైతే జరగకూడదని ఆశించావో ఆ సన్నివేశమే ఎక్కువసేపు జరుగుతోంది. అంతలోనే రంగారావుగారు పందిట్లో ఉన్న మగ పెళ్ళి వారిని ఉద్దేశించిఊ ఇంక ఆలస్యం దేనికి బయలు దేరండి.''అరె సుబ్బారావు సామాన్లు రిక్షాలో పెట్టండి. ఆ కారు లోపల పెట్టండి!''ఇక ఒక్క క్షణం కూడా ఇక్కడ ఉండటానికి వీల్లేదు అన్నట్టుగా ఉన్నాయి వారి మాటలు.

సిగ్గూ ఎగ్గూలేని మగ పెళ్ళివారు ఆనందంగా కదిలారు. మేనమామలు చేతులు కల్పుకున్నారు. జరగకూడనిది జరిగిందన్న అవమానంతో బాధతో ఆడపెళ్ళివారు లోపల్కి కదిలారు.

పెళ్ళి తంతు అంటే ఇలా ఉండాలోయ్'' ఓ మేనమామ మరో మేనమామతో అంటుంటే మగ పెళ్ళివారిలో నవ్వుల జల్లు—

నా పెదాలమీద కూడా మెదిలిందో నవ్వు! ఏడ్వలేక నవ్వుకునే నవ్వు! *


వస్తున్నాడు
వస్తున్నాడు
వస్తున్నాడొస్తున్నాడు
పాపాల భైరవుడు